

జవహర్‌నగర్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య పుట్టిన రోజు వేడుకల్లో మంత్రి మల్లారెడ్డి పాల్గొని కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు ఆమెకు తెలిపారు

## నేటి నుంచి కీసరగుట్టలో కార్తీకమాసం పూజలు

**కీసర, నవంబర్ 13:** ఈనెల 14వ తేదీ నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు కీసరగుట్టలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ తటాకం రమేశ్‌శర్మ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తెలిపారు.

## బీఆర్ఎస్ ప్రచార ఇన్‌చార్జిల నియామకం

**బోడుప్పల్, నవంబర్13:** ఎన్నికల బోడుప్పల్ నగరపాలక సంస్థ ప్రచార బాధ్యతలను సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు డాక్టర్ ప్రీతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి పార్టీలోని కీలకనేతలకు ప్రచార ఇన్‌చార్జిలుగా బాధ్యతలను అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.. నగరపరిధిలోని 1,2,3,4,5,6,17,26,28,27 డివిజన్లను డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి,7,8,9,10,11,15,16,21,22 డివిజన్లను మేయర్ సామల బుచ్చిరెడ్డికి, 12,13,14,18,19,20,23,24,25 డివిజన్లను బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు, మల్లారెడ్డి హెల్త్ యూనివర్సిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రీతిరెడ్డికి ప్రచార బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ తెలిపారు.

## ఫిర్యాదులు, సలహాలు, సూచనలకు సంప్రదించండి

**మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 13:** ఫిర్యాదులు, సలహాలు, సూచనల కోసం పరిశీలకులను సంప్రదించవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మేడ్చల్ నియోజకవర్గానికి జనరల్ అబ్జర్వర్ ఎస్.కె. జైన్(ఐఎఎస్) కీసర రిటర్నింగ్ ఆఫీస్‌లో ఫోన్ నంబర్ 7337047775కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మల్కాజిగిరి, ఉప్పల్ నియోజకవర్గాలకు పూర్వాగార్డ్(ఐఎఎస్)ను కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో F-26లో ఫోన్ నంబర్ 7337047776, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాలకు అమన్ మిట్టల్(ఐఎఎస్)ను ఫోన్ నంబన్ 73370 47778 ప్రగతినగర్‌లోని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓపన్ ఇన్ఫర్మేషన్ ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఫోన్‌లో గాని లేదా నేరుగా కలువవచ్చని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు అబ్జర్వర్లు ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని అన్నారు.

## అగ్ని ప్రమాదంలో రెండు షాపులు దగ్ధం

**పీర్జాదిగూడ, నవంబర్ 13:** దీపావళి పండుగ సందర్భంగా రెండు షాపులకు మంటలు అంటుకుని దగ్దమైన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం ఆదివారం రాత్రి బోడుప్పల్ బాలాజీహిల్స్ శ్రీనివాసగర్‌కాలనీలోని స్టేషనరీ షాపులో పూజా కార్యక్రమంలో భాగంగా దీపాలు వెలిగించి షాపు మూసివేసి వెళ్లారు. కొన్ని గంటల వ్యవధిలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని పక్కనే ఉన్న టైలర్‌షాపు కూడా మంటలు వ్యాపించడంతో వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు ఆర్పివేశారు.ఈ ప్రమాదంలో రెండు షాపుల్లో సుమారు రూ.5లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నిరుపేదలకు అండగా ఉంటాం...

**కీసర, నవంబర్ 13:** నిరుపేదలకు అండగా ఉండి ఆర్థికంగా సహాయం చేస్తామని మండల బీఆర్ఎస్ సీనియర్ నేత నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ అన్నారు. కీసర మండల కేంద్రంలోని బోయిన లక్ష్మి మృతి చెందింది. సోమవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబీకులకు నాయకపు వెంకటేశ్ రూ.10వేలు,కీసర మాజీ ఎంపీటీసీ రమేశ్‌గుప్త రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీసరలో ఎవరు మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకోవడానికి వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బొట్టు రమేశ్‌యాదవ్, చిక్కుడు రమేశ్‌యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆఖరి మజిలీకి..అవస్థలు లేకుండా..

- స్నానాల గదులు, బర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల ఏర్పాటు
- బాధలకు సాంత్వననిచ్చే పచ్చదనం
- తీరిన ప్రజల ఇబ్బందులు



నాగారంలో ఏర్పాటు చేసిన వైకుంఠధామం



పీర్జాదిగూడ వైకుంఠధామంలో ఏర్పాటు చేసిన బర్నింగ్ ప్లాట్‌ఫాంలు

**మేడ్చల్, నవంబరు 13:** కన్ను తెరిస్తే జననం...కన్ను మూస్తే మరణం. కులం, మతం ఏదైనా జననంతో పాటు మరణానికి అంతే ప్రాధాన్యత ఉంది. బాధతో నిర్వహించే ఈ పవిత్ర కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు ఉండేవి. శ్మశానవాటికకు వెళ్లేందుకు సరియైన దారి ఉండేది కాదు, లోపలికి వెళ్తే సరైన వసతులు ఉండేవి కావు. స్వరాష్ట్రంలో పరిస్థితి మారింది. శ్మశాన వాటికలు అభివృద్ధి చెందాయి. సకల సౌకర్యాలతో వైకుంఠధామాలు మారాయి.

### ఊరూరా వైకుంఠధామాలు

మేడ్చల్ నియోజకవర్గంలో మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతపల్లి, ఘట్‌కేసర్, కీసర మండలాల్లో 61 పంచాయతీలు ఉండగా, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, నాగారం, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, జవహర్‌నగర్, పిర్జాదీగూడ, బోడుప్పల్ మున్సిపాలిటీలు ఉన్నాయి. దాదాపు అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీల్లో శ్మశాన వాటికలకు ఇబ్బంది ఉండేది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వైకుంఠధామాలను స్థానిక సంస్థలు అభివృద్ధి చేశాయి. గ్రామంలోని ప్రజలంతా ఒకేచోట కర్మకాండ నిర్వహించుకోవడంతో భూమి కొరత కూడా తీరింది. అభివృద్ధి చేసిన వైకుంఠధామాల్లో నీరు, స్నానాల గదులు, ఆధునిక బర్నింగ్ ప్లాట్‌ఫాంలు, విద్యుత్ సౌకర్యం, దింపుడు కళ్లాల నిర్మాణం జరిగింది. శ్మశాన వాటికకు వెలుపల, లోపల సీసీ రోడ్డు సౌకర్యం కల్పించారు. పిచ్చి మొక్కలను తొలగించి, హరితహారంలో భాగంగా పచ్చదనం పెంచారు. పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో దాదాపు రూ.3 కోట్లతో వైకుంఠ ధామాన్ని అభివృద్ధి చేశారు. అలాగే అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో రూ.లక్షల నుంచి రూ. కోట్ల వరకు వ్యయం చేసి ఆధునిక సౌకర్యాలు కల్పించారు. దీంతో ఉమ్మడి రాష్ట్రంలో పడిన బాధలు తీరిపోయాయి.

### ఇబ్బందులు తప్పాయి...



తెలంగాణ రాక ముందు చాలా ఇబ్బందులు ఉండేవి. నీళ్లు లేక వ్యవసాయల బోరు బావులు, కుంటల వద్దకు వెళ్లాల్సి వచ్చేది. రోడ్డు సరిగా లేక శవం ఎత్తుకెళ్లడానికి ఇబ్బంది ఉండేది. బాత్‌రూంలు, షెడ్‌లు లేకపోయేవి. చావు బాధతో పాటు ఈ ఇబ్బందులు కూడా ఉండేవి. వర్షాకాలం వచ్చిందంటే మరింత ఇబ్బందిగా ఉండేది. తెలంగాణ వచ్చినంక ఆ ఇబ్బందులన్ని తీరాయి. శ్మశాన వాటికల్లో ఇబ్బందులను తొలగించిన మున్సిపాలిటీ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు.

**-ఉన్నిగొర్ల గోపాల్ యాదవ్, గుండ్లపోచంపల్లి**

## ఘట్‌కేసర్‌లో ఘనంగా సదర్ వేడుకలు



యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్‌లో పాల్గొన్న చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్.

**ఘట్‌కేసర్,నవంబర్13:** ఘట్‌కేసర్‌లో యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సదర్ వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు యాదవులు తమ దున్నపోతులను అందంగా అలంకరించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యాదవులందరు తలపాగలు ధరించి సంప్రదాయబద్ధంగా కనిపించారు.ప్రత్యేకంగా దున్నపోతులకు రంగులు, పూలు, ఇతర అలంకరణ వస్తువులతో అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. ఇక్కడి యాదవ సంఘంలో కృష్ణునికి ప్రత్యేక పూజలు జరిపి యాదవ సంఘం ప్రతినిధుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సదర్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు దీపావళి,సదర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,యాదవ సంఘం అధ్యక్షుడు రాజబోయిన యాదగిరి యాదవ్,ప్రధాన కార్యదర్శి గాజుల వీరేందర్ యాదవ్,కౌన్సిలర్ బత్తుల నరేష్ యాదవ్,యాదవ సంఘం ప్రతినిధులు నర్సింహ యాదవ్,సత్యనారాయణ యాదవ్,ఎల్.సత్యనారాయణ యాదవ్,రాములు యాదవ్,సురేష్ యాదవ్,చిత్తారి యాదవ్, అంజయ్య యాదవ్, పొన్నయ్య యాదవ్,కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి

**మేడ్చల్ కలెక్టరేట్,నవంబర్ 13:** ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి సూచించారు.నాగారం మున్సిపాలిటీ 17వ వార్డు సత్యనారాయణ కాలనీలో కొలువైన శ్రీ రమా సత్యనారాయణ స్వామి, శ్రీ షిర్డీ సాయిబాబా, శ్రీ పోచమ్మ దేవస్థానం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి 18 అంశాలపై చర్చించారు.అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఆలయాల శాశ్వత చైర్మన్ అన్నంరాజు శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, అధ్యక్షులు వి.హరగోపాల్, ఉపాధ్యక్షులు కె.వెంకటేశ్వర్‌రావు, వై.వి.వి.రంగారావు, ప్రధాన కార్యదర్శి పి.నిరంజన్ బాబు, కోశాధికారులు వి.శ్రీనివాస్, పి.రమేష్, కార్యదర్శులు కమలాకర్ రెడ్డి, వేదవతి, రాంచందర్, వెంకటేశ్వరరావు,పవన్‌కుమార్, వెంకట్‌నారాయణ, ఉమాశంకర్,బిక్షపతి, సభ్యులుగా పద్మ, బీములు, రాందాస్, సలహాదారులుగా రాంరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, యాదగిరి, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డిలను ఏన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ కాలనీ అధ్యక్షులు రఘుప్రసాద్,నాయకులు వెంకటరత్నం, నాగరాజు, బౌద్ధనగర్ కాలనీ అధ్యక్షులు సుధాకర్, నాయకులు నగేష్, శ్రీనివాస్ నగర్, శివసాయి ఎన్‌క్లేవ్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.



నాగారంలో రమా సత్యనారాయణ స్వామి, శ్రీ షిర్డీ సాయిబాబా, పోచమ్మ ఆలయాల నూతన కమిటీ సభ్యులు

## భక్తి శ్రద్ధలతో హర్వెస్ట్ ఫెస్టివల్

**ఘట్‌కేసర్,నవంబర్13:** ఘట్‌కేసర్‌లోని గాస్‌పాల్ లోకల్ చర్చిలో దీపావళి రోజు హర్వెస్ట్ ఫెస్టివల్ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పండ్లు,పూలు,స్వీట్లతో అలంకరించిన చర్చి ప్రతినిధులు ఈ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బైబిల్ వాఖ్యలు వినిపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు చామకూర భద్రారెడ్డి పాల్గొని క్రిష్టియన్లకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్,వైస్ చైర్మన్ మాధవ రెడ్డి,మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యురాలు బొట్టు అరుణ కృపానిధి,నాయకులు పాల్గొన్నారు.



గాస్‌పాల్ లోకల్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు చామకూర భద్రారెడ్డి